ప్రజాశక్తి
సోమవారం 2 జనవరి 2023 | 5 | అనంతపురం

వార్షిక లక్ష్యం 86.7 శాతం సాధించాం

- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
- 15 ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించాం
- అనంతపురం డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శివరాం ప్రసాద్

డిటిసి శివరాంప్రసాద్

2022-23 వార్షిక ఆర్థిక లక్ష్యాల్లో 86.7 శాతం లక్ష్యాన్ని ఇప్పటి వరకు సాధించాం. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. అని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రవాణ శాఖ ఆధ్వర్యంలో చేపడుతన్న కార్యక్రమాల గురించి ఆయన తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్ర : ఈ ఏడాదిలో శాఖ పరిధిలో జరిగిన పురోగతి ఏమిటి.?

డిటిసి : ఈ ఏడాది వార్షిక ఆర్థిక లక్ష్యం 2022-23 ఆర్థిక సంవత్సరానికగానూ రూ.206.42 కోట్లు కాగా ప్రస్తుతం డిసెంబరు ఆఖరు వరకు రూ.139.98 కోట్లు ఆర్థిక లక్ష్యం చేరుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.121.38 కోట్లు సాధించాం. మొత్తంగా 86.7 శాతం పురోగతి సాధించాం. ఇందులో త్రైమాసిక పన్నుల రూపంలో 29.16 కోట్లు, రిజిస్ట్రేష్నన్లు చెల్లించే పన్నుల రూపంలో రూ.66.07 కోట్లు, ఫీజుల రూపంలో రూ.7.98 కోట్లు, జరిమానాల రూపంలో రూ.16.52 కోట్లు, యూజర్ ఛార్జీల కింద రూ.1.62 కోట్లు ఆదాయం సమకూరింది.

ప్ర : రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డిటిసి : రోడ్డు ప్రమాదాల జరగడానికి గల కారణాలను రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాల్లో అనుబంధ శాఖలన్నింటితోనూ కలిపి ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. జిల్లా పరిధిలో మొత్తం 15 ప్రాంతాలు బ్లాక్ స్పాట్స్‌గా ఉన్నట్టు గుర్తించాం. ఎక్కువ ప్రమాదకరంగానున్న ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు రోడ్డు నిర్మాణంలో చేపట్టాల్సిన మార్పులపైనా తగిన సూచనలు చేశాం. వాటిని ఆ రోడ్డు నిర్వహించే ఇంజినీరింగ్ విభాగాలు మార్పులు చేపట్టే అవకాశాలున్నాయి. ప్రధానంగా అనంతపురం నగర శివారులోని పంగల్‌రోడ్డు, రాప్తాడు వద్ద చెన్నై హైవే, బెంగళూరు హైవేను కలిపే రహదారి, తపోవనం వద్ద జాతీయ రహదారి 44లో మార్పులు చేయాల్సి ఉంది.

ప్ర : ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏమైనా నిర్వహిస్తున్నారా ?

డిటిసి : అవును నిర్వహిస్తున్నాం. 2021లో కోవిడ్ సమయంలో తక్కువగా నిర్వహించాం. 2022 మాత్రం ఆరు ప్రాంతాల్లో ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ప్రమాదాలు జరిగిన వెంటనే అందుకుగల కారణాలను తెలుసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం అనుబంధ శాఖలన్ని పరిశీలించి నివేదికను అందివ్వాల్సి ఉంటుంది. ఈ నివేదికల ఆధారంగా ప్రమాదానికి కారణాలను తెలుసుకుని, వాటి నివారణకు చర్యలు తీసుకునేందుకు కూడా వీలుంటుంది.

ప్ర : పట్టణాలు, నగరాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. వీటి నిర్వహణపై ట్రాఫిక్ సెప్టీ కమిటీల్లో చర్చిస్తున్నారా ?

డిటిసి : చాలా వరకు చర్చకు వస్తున్నాయి. అయితే వాటిని అమలు చేయడం, ఇబ్బంది కలుగకుండా చేయడం వివిధ శాఖల పరిధిలో ఉంటుంది. నిర్మాణ సంబంధమైనవి అయితే స్థానిక సంస్థల్లోని ఇంజినీరింగ్ విభాగాలు చేపట్టాలి. వాటి నిర్వహణ పోలీసు శాఖ చేపడుతుంది. అక్కడ మా పాత్ర తక్కువగానే ఉంటుంది. గమనించిన అంశాలను ట్రాఫిక్ సెప్టీ కమిటీలో ప్రస్తావన చేయగలం. సమస్యను వారి దృష్టికి తీసుకెళుతాం.

పుట్టపర్తి కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

అనంతపురంలో కలెక్టర్ నాగలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప

2023 నూతనోత్సాహం..!

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి 2022కి టాటా చెప్పి, 2023కు స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుసుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి తోటి మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజకీయ పార్టీ నాయకుల నివాసాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. అధికారులు కూడా వారి ఉన్నత శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయాలు అధికారులు, ప్రజలు, సందర్శకులతో కిక్కిరిసింది.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు
- ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి
- ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

గడచిన రెండేళ్లుగా కోవిడ్ భయాలు, ఆంక్షల నడుమ సాగిన నూతన సంవత్సర వేడుకలు ఈ సంవత్సరం జోరుగా సాగాయి. కొత్త భయాలున్నప్పటికీ ఆ ప్రభావాలేవి కనిపించకపోవడంతో కొంత ఉత్సాహపూరిత వాతావరణంలోనూ కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. ఆదివారం ఉదయం నుంచే నాయకుల ఇళ్ల వద్ద ఆయా పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులుదీరారు. దీంతో వారి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ప్రాంతం మాత్రం ఈసారి బోసిపోయి కనిపించింది. గతంలో ఎప్పుడూ క్యాంపు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే పుర ప్రముఖులందరికీ అవకాశం కల్పించేవారు. దీంతో నాయకులు, అధికారులు కూడా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద భారీగా జనాలు గుమికూడి కనిపించేవారు. అదే సందర్భంగా పక్కనేవున్న జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా అధికారుల ఇళ్ల వద్ద కూడా సందడి కనిపించేది. కాని ఈసారి అందుకు భిన్నంగా కలెక్టర్ రెవెన్యూ కార్యాలయంలోనే కలిసేందుకు అవకాశం కల్పించారు. శుభాకాంక్షలు తెలిపే వారు అక్కడికే వెళ్లి కలిశారు. మంత్రి ఉషచరణ్ శ్రీ కళ్యాణదుర్గంలోనే నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఇచ్చే పింఛన్ కార్యక్రమంలో బ్రహ్మసముద్రంలో పాల్గొన్నారు. ఇక పుట్టపర్తి కలెక్టరేట్‌లో కలెక్టర్ బసంత్‌కుమార్ నూతన వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ ముందుస్తుగా బొకేలు, స్వీట్ బాక్సులు తేవొద్దని తెలపడంతో అధికారులు మొక్కలను తీసుకుని వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అందరు ఎమ్మెల్యేల నివాసాల వద్ద వారి అభిమానుల కోలాహలం కన్పించింది.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ ఫక్కీరప్ప, చిత్రంలో ప్రజాశక్తి సిబ్బంది

పరాయి పాలనను సాగనంపుదాం

- నేను లోకల్... ఫుల్ టైం పొలిటీషియన్..
- అధికారం లేకుంటే వారిది అడ్రస్ ఉండదు
- ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి-హిందూపురం

2023వ సంవత్సరం నుంచి హిందూపురం నియోజకవర్గంలో పరాయి పాలనకు స్వస్తి పలుకుదామని ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయన కార్యాలయ ఆవరణంలో పాత్రికేయులు, పార్టీ కార్యకర్తలకు దుస్తులు, తిరుపతి లడ్డు, కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఎప్పుడూ నమ్ముకున్న కార్యకర్తల కోసమే పని చేస్తానని చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కష్టపడి పంట మనం పండిస్తే, దాన్ని వేరే వ్యక్తులు తింటున్నారని చెప్పారు. నూతన సంవత్సరం నుంచి పరాయి పాలకు స్వస్తి పలుకుదాం అన్నారు. స్థానికులు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా వైసీపీ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కొంత మంది పార్టీలోకి వలస వచ్చి రాజ్యం ఏలుతున్నారని, వారందరూ 2024లో పార్టీ అధికారంలోకి రాకుంటే ఏ ఒక్కరూ పార్టీలో ఉండరన్నారు. అధికారం కోసం పార్టీలు మారే వారికి అందలం ఎక్కించారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం, నమ్ముకున్న కార్యకర్తల కోసం, ప్రజా సమస్యల కోసం కష్టపడి పని చేసి, జైళ్లకు వెళ్లిన వారికి ప్రస్తుతం తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమైనప్పటికి పార్టీలో ఉండి తనని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉండి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతిశీలత వైపు పురోగమించాలి

సిపిఎం క్యాలెండర్ ఆవిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

తిరోగమన శక్తులు బలపడి సమాజాన్ని విచ్ఛిన్నం చేసే క్రమంలో ప్రగతిశీల శక్తులు మరింత బలపడాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని వక్తలు పేర్కొన్నారు. మహనీయులు, సిపిఎం ఆధ్వర్యంలో సామాజిక మార్పుకు కృషి చేసిన వారి జీవిత విశేషాలతో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్జీవో హోంలో ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షతన ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 'నూతన సంవత్సరం సవాళ్లు-ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యాలు' అన్న అంశంపై చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం జరుపుకోవడంపై ప్రజల్లో అనేక భిన్నమైన అభిప్రాయాలున్నప్పటికీ కులాలు, మతాలకు అతీతంగా జరుపుకునే వేడుకగా ఇది మారిందన్నారు. ఇది ఆహ్వానించదగ్గ అంశమని చెప్పారు. అయితే ఇటీవలి కాలంలో ఈ వేడుకను ఆధారంగా చేసుకుని కూడా మనుషుల మధ్య చీలికను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దీన్ని తిప్పికొట్టే విధంగా ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరముందని చెప్పారు. సీనియర్ న్యాయవాది రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజలు, ప్రాంతాల మధ్య విభజన తీసుకొచ్చే విధానాలు అమల్లో ఉన్నాయని చెప్పారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా ప్రాంతాల మధ్య కూడా చీలికలు ఏర్పడే పరిస్థితులు నెలకొంటూ ఉండటం ఆందోళన కలిగిస్తున్న అంశమని పేర్కొన్నారు. వీటన్నింటినీ తిప్పికొట్టేందుకు పురోగామి శక్తులు బలపడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తెలిపారు. మానవహక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఒకే కాలమానాలను అనుసరించే ఉద్దేశంతో క్యాలెండర్ అన్నది రూపొందించడం జరిగిందన్నారు. నేడు అందరూ ఆచరిస్తున్న ఈ క్యాలెండర్ మొదట బాబిలోనియాలో పుట్టిందన్నారు. ఆ తరువాత జర్మనీలో ఇప్పుడు పాటించే క్యాలెండర్‌ను రూపొందించారన్నారు. దీనిపైనా నేడు దేశంలో అనేక వివాదాలు చోటు చేసుకుంటూ ఉండటం శోచనీయమన్నారు. దేశంలో పాసిస్టు విధానాలు అమలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. అప్రకటిత ఎమర్జెన్సీ నేడు కొనసాగుతోందన్నారు. ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా సహించే పరిస్థితి లేకుండా ఉందన్నారు. ఇటువంటి తరుణంలో 2023 సంవత్సరంలో ప్రజాతంత్ర ఉద్యమాలు మరింత బలపడి మతోన్మాద శక్తులను ఓడించాలని ఆకాంక్షించారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్.ఎం.బాషా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మహనీయులతో సిపిఎం క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. సామాజక మార్పు కోసం కృషిచేసిన వ్యక్తులను ఎప్పటికప్పుడు మననం చేసుకోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, రిటైర్డు తహశీల్దారు జయరామప్ప, మానవ హక్కుల వేదిక నాయకులు అబ్దుల్ రసూల్, ప్రముఖ డాక్టర్ వీరభద్రయ్య, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, సామాజికవేత్త బోస్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైసిపి పాలనతో ప్రజలకు విసుగు

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కొత్తచెరువు : గత నాలుగేళ్లుగా వైసిపి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, ఈ నేపథ్యంలో 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా ఆయన కొత్తచెరువుకు ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బుక్కపట్నం రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు విసుకు చెందారన్నారు. ఏదో రూపంలో భారాలను మోపుతున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. గతంలో తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా పుట్టపర్తి నియోజకవర్గ అభివద్ధికి కషి చేశానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేసి టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచి వెంకటరమణప్ప, మాణిక్యం బాబా, నాయకులు నాగేందర్, ప్రసాద్, గాజుల చంద్రమోహన్, బండ్లపల్లి రాజు, ఆలకుంట శ్రీనివాసులు, సైకిల్ షాప్ బాబా, ఇదయ్‌తుల్లా, లక్ష్మీనారాయణ, బాలు, సయ్యద్, రామచంద్ర, సూర్యనారాయణ, కిష్టప్ప, శివ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం ప్రాంత అభివృద్ధే లక్ష్యం : జికె.కృష్ణమూర్తి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం ప్రాంత అభివృద్ధే తన అంతిమ లక్ష్యమని పారిశ్రామికవేత్త జికె.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పార్వతీనగర్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మీయుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అభిమానులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభ్యున్నతి కోసం అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందిచాలని కోరారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ కళ్యాణదుర్గం ప్రాంతాన్ని ప్రగతి బాటలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్నామన్నారు. ఇదివరకే విరివిగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. పట్టణ తలమానికమైన అక్కమాంబ కొండపైన ఆలయానికి రూ.3 కోట్లతో మెట్లు ఏర్పాటు, కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకునేందుకు రూ.40 లక్షల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు, పలు గ్రామాల్లో తాగునీటి శుద్ధజల ప్లాంట్లు, ఆలయాల అభివృద్ధికి లక్షలాది రూపాయాల విరాళాలు అందజేసినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువత అభ్యున్నతికి ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు భూ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజల స్థితిగతులు నిరుద్యోగులకు ఉపాధి, ఆర్థిక పరిస్థితులపై ఇదివరకే ప్రభుత్వ ఉన్నతాధికారులను సంప్రదించి నివేదిక అందజేశామన్నారు. దారిద్ర్యరేఖను అధిగమించాలంటే అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందజేయాలని విన్నవించారు. అనంతరం జికె.కృష్ణమూర్తిని అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాత్రికేయులకు మిఠాయిలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం యుటిఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఈశ్వరయ్య, జె.నాగరాజు, తిమ్మప్ప, చిత్తప్ప, గోళ్ల సర్పంచి కవిత బొజ్జన్న, మాజీ ఎంపీపీ చిత్తప్ప, అక్కమాంబ ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ గొర్ల గోవిందరాజులు, అక్కమాంబ ఆలయ కమిటీ ఛైర్మన్ కిరీటి యాదవ్, చల్లా కిషోర్ చౌదరి, తిప్పేస్వామి నాయక్, వీరేష్, తిప్పేష్, ఆర్‌కె.అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.



పారిశ్రామికవేత్త జికె.కృష్ణమూర్తిని సన్మానిస్తున్న అభిమానులు

రాష్ట్ర మహాసభలకు తరలిన సిఐటియు నాయకులు

పెనుకొండ : భీమవరంలో జరిగే 14వ సిఐటియు రాష్ట్ర మహాసభల్లో పాల్గొనేందుకు పెనుకొండ రైల్వే స్టేషన్ నుంచి సత్యసాయి జిల్లా సిఐటియు నాయకులు ఆదివారం వెళ్లారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసు లు, ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, జిల్లా కార్యదర్శులు రమేష్, లక్ష్మీనారాయణ, బాబా, సాంబ, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, నరసింహులు, దిల్షాద్, శ్రీదేవి, సౌభాగ్య, రఫీ, నారాయణ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించబోతున్నట్లు తెలిపారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

నార్పల : ప్రజాశక్తి నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఎంపీడీవో దివాకర్, ఎంపిపి నాగేశ్వరరావు, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నాగలింగారెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలను నిర్భయంగా వార్తల రూపంలో రాస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చి ప్రజాశక్తి దినపత్రిక ప్రజలకు అనునిత్యం చేరువలో ఉంటోందన్నారు. భవిష్యత్తులో ప్రజాశక్తి దినపత్రిక ఉన్నత శిఖరాలకు చేరాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎంపిటిసి కాటమయ్య, మాజీ సర్పంచులు వెంకట్రాముడు, భయపరెడ్డి, దుగుమర్రి నారాయణరెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నూర్ మొహమ్మద్, నరేంద్ర పాల్గొన్నారు.

నేడు వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునేందుకు ఏర్పాటు చేసినట్లు సమూహ దేవాలయాల కార్యనిర్వహణాధికారి కె.శ్రీనివాసులు, ఆలయ కమిటీ అధ్యక్షులు గౌని పాలాక్షిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయానికి వచ్చే భక్తులు మాస్కులు ధరించి రావాలన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అలాగే పట్టణంలోని బళ్ళారి రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న పాండురంగ స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసినట్లు స్వకుల సాలి సమాజం ఆలయ కమిటీ అధ్యక్షులు డిఆర్ శివశంకర్ తెలియజేశారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

ఉరవకొండ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్మికులకు ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా దుస్తులను అందజేశారు. అంతకుముందు ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేశవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పురుషోత్తం, టిడిపి నాయకులు నర్రా కేసన్న, మోపిడి గోవిందు, రాజగోపాల్, రామకృష్ణ, భరత్ సిద్ధప్ప, రవికుమార్, ఇంద్రావతి సుధాకర్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వీధిదీపాలను ప్రారంభించిన మేయర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని 41వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను నగర మేయర్ మహమ్మద్ వసీం ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు గోగుల లక్ష్మీదేవి, కమల్‌భూషణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగరానికి నూతన శోభను తీసుకువచ్చేలా రోడ్ల అభివృద్ధిని చేపట్టడంతో పాటు ఆయా రోడ్లలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ఈ రోడ్లలో ప్రయాణం అంటేనే వాహనదారులు ఇబ్బందులు పడేవారన్నారు. నేడు సౌకర్యవంతంగా వాహనదారులు ప్రయనించేలా నగరంలో అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:GOOTY
E.P. 10/2020 in O.S 55/2017
Between:
Oruganti Satyanarayana ...**Decree Holder**
And
Pinni @ Pinnivaru Nagendra Prasad ...**Judgement Debtor**
TO
JUDGEMENT DEBTOR
Pinni @ Pinnivaru Nagendra Prasad , S/o late P.Venkataramaiah, Hindu, major, aged about 47 years, D.No 5/29, Dhabada Veedhi, Pamidi town and Mandal, Anantapur district.
Where as the Decree holder has instituted a petition against you for attachment of the amount lying in C.C.D of Junior Civil Judge's Court, Gooty in E.P 93/2017 in O.S 40/2017 on the file of Junior Civil Judge, Gooty belong to you U/O 21 Rule 22 & 52 C.P.C basing on the decree. You are here by noticed U/O 21 Rule 22 C.P.C to appear in this court in person or pleader duly instructed and able to answer all material question relating to the execution petition on 04/01/2023 at 10:30 A.M in the fore noon and that in default of your appearance on the fore said day, the above execution petition will be heard and determined in your absence.
N.Md.Ismail.M.A.B.L.,
Advocate for Decree holder, Gooty.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:GOOTY
E.P. 11/2020 in O.S 56/2017
Between:
Pagadala Ravindra Babu ...**Decree Holder**
And
Pinni @ Pinnivaru Nagendra Prasad ...**Judgement Debtor**
TO
JUDGEMENT DEBTOR
Pinni @ Pinnivaru Nagendra Prasad S/o late P.Venkataramaiah, Hindu, major. aged about 47 years, D.No 5/29, Dhabada Veedhi, Pamidi town and mandal, Anantapur district.
Where as the Decree holder has instituted a petition against you for attachment of the amount lying in C.C.D of Junior Civil Judge's Court, Gooty in E.P 93/2017 in O.S 40/2017 on the File of Junior Civil Judge, Gooty belong to you U/O 21 Rule 22 & 52 C.P.C basing on the decree. You are here by noticed U/O 21 Rule C.P.C to appear in this court in person or pleader duly instructed and able to answer all material question relating to the execution petition on 05/01/2023 at 10:30 A.M in the fore noon and that in default of your appearance on the fore said day, the above execution petition will be heard and determined in your absence.
N.Md.Ismail.M.A.B.L.,
Advocate for Decree holder, Gooty.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే కె.మధుసూదన్ గుప్తా నివాసంలో ఆదివారం భారీ కేక్‌లను కట్‌చేసి పంచిపెట్టారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆయనకు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానం చేశారు. బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ, డోన్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు కె.మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ జి.గోవర్ధన్‌రెడ్డి నివాసాల వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసిపి నేతల చేత కేకులు కట్‌చేసి పంచిపెట్టారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులకు శాలువాలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. పట్టణంలోని 22వ ఎన్నికల వార్డులో కొత్త సంవత్సరాది సందర్భంగా పెంచిన 2,750 పింఛను మొత్తాన్ని ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు అందజేశారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అనంతరం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ప్రజాశక్తి 2023 సంవత్సరపు క్యాలెండర్‌ను విప్ కాపు రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద అనేకమంది గోవింద్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కాలవను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతపురం : నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం బోర్డ్ మెంబర్ గద్దె.కేశవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని రైతులు, ప్రజలకు నూతన సంవత్సరంలో మంచి జరగాలని

గుత్తిలో మధుసూదన్ గుప్తకు కేక్ తినిపిస్తున్న అభిమానులు

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందేస్తున్న కార్యకర్తలు

రాయదుర్గంలో కేక్ తినిపిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ఆకాంక్షించారు.

శింగనమల : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ఆ భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర, టిడిపి మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, ఆదినారాయణ, నారాయణస్వామి, శ్రీనివాసులు గౌడ్, బండి పరశురాం, డేరంగుల కృష్ణయ్య, సావిత్రమ్మ, నాగేంద్ర, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బుక్కరాయసముద్రం : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జంతలురు గ్రామం వద్ద ఉన్న 14వ పటాలంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ఐపిఎస్ అజిత వేజెండ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె 14వ పటాలపు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త ఏడాది ఉద్యోగంలో ఎటువంటి ఇబ్బందులూ రానివ్వకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, ఆర్ఎస్ఐలు రాము, నాగేంద్ర, లోకేశ్వర్ నాయుడు, రామారావు, రాజశేఖర్, పటాలపు సిబ్బంది పాల్గొన్నారు. .

పుట్లూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ పార్టీల కార్యకర్తలు తమ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

సేవలోనే ఆత్మసంతృప్తి ఉంది..
ఆర్‌డిఒ జె.రవీంద్ర

పిల్లలతో కేక్ కట్‌చేయిస్తున్న ఆర్‌డిఒ రవీంద్ర

ప్రజాశక్తి-గుంతకల్లు

బుద్ధి మాంద్యం పిల్లలకు సేవ చేయడంలో ఆత్మ సంతృప్తి ఉందని గుంతకల్లు రెవెన్యూ డివిజన్ అధికారి జె.రవీంద్ర అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ల ఆర్థిక సౌజన్యంతో పట్టణంలోని ఎంవిఐ కార్యాలయం వెనుక భాగంలో శ్రీ వివేకానంద ఉద్యానవనంలో 42 మంది బుద్ధి మాంద్యం గల పిల్లలకు దుస్తులను ఆర్‌డిఒ జె.రవీంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బుద్ధి మాంద్యం పిల్లలకు దుస్తులను అందజేయడం సంతృప్తిగా ఉందన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం రోజును వారితో గడపడం దైవ సాన్నిధ్యంలో ఉన్నట్టుగా భావిస్తున్నామన్నారు. అనంతరం పిల్లలతో కేక్ కోయించి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని గుంతక ల్లు, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల తహశీల్దార్లు మహబూబ్ బాషా, సునీతా బాయి, ఈరమ్మ, అలెగ్జాండర్, బ్రహ్మయ్య, అనిల్ కుమార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి
డిఎస్‌పి శ్రీనివాసులు

డిఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేద్దామని డీఎస్పీ బి. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం, రాయదుర్గం సిఐ, ఎస్ఐలు, సిబ్బంది డీఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో కొత్త ఒరవడి సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలని తెలియజేశారు. రాజకీయ పార్టీలనాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్, తేజోమూర్తి, యుగంధర్, ఎస్ఐలు నాగమధు, సుధాకర్, శివ, పరశురాం, యువరాజ్, రాజన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గడప వద్దకే పింఛను అందిస్తున్న ఘనత వైసిపిదే

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గడప వద్దకే వెళ్లి పింఛను అందిస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నగర మేయర్ మొహమ్మద్ వసీం కొనియాడారు. ఆదివారం నగరంలోని 38వ డివిజన్ పరిధిలో మేయర్ వసీం పెంచిన రూ.2750 పింఛన్‌ను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గతంలో వృద్ధులు, వికలాంగులు పింఛన్లు తీసుకోవాలంటే రోజుల తరబడి పంచాయతీ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేడు అందుకు భిన్నంగా తెల్లవారుజామునే ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ వ్యవస్థను తీసుకువచ్చి అవ్వాతాతల కళ్లలో వెలుగులు తీసుకువచ్చిన గొప్ప నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన మాట మేరకు దశల వారీగా పింఛన్ మొత్తాన్ని పెంచుతూ ఈ నెల నుండి రూ.2750 పింఛన్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. అర్హుల పింఛన్లు తొలగించడం లేదన్నారు. కేవలం రీ వెరిఫికేషన్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోందన్నారు. వచ్చే యేడాది నుండి రూ.3 వేలు పింఛన్ పెరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో మరింత సాయం పెరగాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, నగరపాలక సంస్థ

బుక్కరాయసముద్రంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు అనంత, పద్మావతి మేయర్ వసీం, మాజీ ఎమ్మెల్యే విశ్వ

కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైసిపి డివిజన్ కన్వీనర్ ఖాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. దేశంలో 15 రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వాలు ఏవీ లేవన్నారు. కేవలం వైసిపి ప్రభుత్వం మాత్రమే పేదలకు అందిస్తోందని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శవంతమైన పాలనగా ఆయన అభివర్ణించారు. ఆదివారం ఉరవకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెంచిన పింఛన్లు, కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విశ్వ మాట్లాడారు. రాష్ట్రంలోని సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. అనంతరం మండలంలో నూతనంగా మంజూరైన 355 మందికి పింఛన్లను విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లలిత, ఎంపిడిఒ అమృతరాజ్, ఈవో గౌస్‌మొహిద్దీన్, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం గుత్తి రోడ్డులోని విద్యుత్ కళాభారతిలో కొత్త పింఛన్‌దారులకు వైఎస్ఆర్ పింఛను కానుక పంపిణీ చేశారు. నగర మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలో కొత్తగా మంజూరైన పింఛన్లను

అనంతపురంలో పింఛను అందజేస్తున్న మేయర్ వసీం

లబ్ధిదారులకు అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పింఛన్‌దారులతో కలిసి ఎమ్మెల్యే అనంత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో జనవరి నెలలో కొత్తగా 920 మందికి పింఛన్ మంజూరు చేసినట్లు చెప్పారు. వాలంటీర్లు ఆదివారం అయినా, నూతన సంవత్సరం ప్రారంభం రోజయినా తెల్లవారుజాము నుంచే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు, అవాస్తవ ప్రచారాలు చేసినా నమ్మొద్దని.. జగన్ సీఎంగా ఉన్నంత వరకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదని స్పష్టం చేశారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్ నందు సర్పంచి వరలక్ష్మి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో తోపుదుర్తి నయనతార రెడ్డి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సత్తిబాబు, ఎంపీపీ హేమలత, ఎంపిటిసి నీలిమ, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బాలపోతన్న, వాసుదేవరెడ్డి, ఫణిరెడ్డి, సచివాలయ, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న పింఛన్ కానుక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొన్నారు. నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎంపీపీ సునీత, జెడ్పిటిసి భాస్కర్, ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, వెంకటశివారెడ్డి, సర్పంచులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత ఫుడ్ ఫ్రిడ్జ్ ప్రారంభోత్సవం

అనంతపురం : అనంతపురం క్లబ్ ఆవరణంలో ఉచిత ఫుడ్ ఫ్రిడ్జ్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథి డీఎస్పీ శ్రీనివాసులు రిబ్బన్ కట్‌చేసి ఫుడ్ ఫ్రిడ్జ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనంతపురం క్లబ్ కేశవరెడ్డి నాయకత్వంలో చాలా మంచి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్లబ్ సెక్రటరీ పి కేశవరెడ్డి, ఫ్రిడ్జ్ డోనర్ చంద్రకాంత్ నాయుడు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జి.రమేష్, ఎఎం ఇసాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసులు

ఆర్‌ఒ ప్లాంటును ప్రారంభిస్తున్న బిసి వెల్ఫేర్ అధికారి కుష్బూ

వసతి గృహాలకు ఆర్‌ఒ ప్లాంట్లు వితరణ

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ అర్బన్, రూరల్ బీసీ కళాశాల బాలికల వసతి గృహాలకు ప్రముఖులు, ప్రవాస ఆంధ్రులు డాక్టర్ జీవీ నాయుడు మంచినీటి ఆర్‌ఒ ప్లాంట్లను ఆదివారం వితరణ చేశారు. ఈ ప్లాంట్లను బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి డిడి కుష్బూ కొఠారి ప్రారంభించారు. అనంతరం వసతి గృహాలలోని బాలికలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి ప్రతాపరెడ్డి హెచ్‌డబ్ల్యూఒ సుభాషిని, సుజాత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలోని కణేకల్ రోడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన నివాసం ఉండే శ్రీనివాస రెసిడెన్సీ (లాడ్జి) యజమాని కుమారుడు అరవింద్ (22) ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అరవింద్ డిగ్రీ చదువుతున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియడంలేదు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పట్టణంలోని కర్నూలు రోడ్డులో ద్విచక్ర వాహనంలో హెడ్ కానిస్టేబుల్ సజాద్ వెళుతుండగా కుక్క అడ్డురావడంతో వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. కరిడికొండ గ్రామానికి చెందిన వేణుగోపాల్, కుమార్‌లు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గ్రామ సమీపంలో ఓ డాబా వద్ద 44వ జాతీయ రహదారిపై వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదాల్లో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆటో బోల్తా..ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు రూరల్ మండల పరిధిలోని నక్కలదొడ్డి కొట్టాల గ్రామం సమీపంలో ఆదివారం ఆటో బోల్తాపడిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు..గుంతకల్ సమీపంలో కట్టెలు కొట్టడానికి కూలికి వెళ్లిన నలుగురు సాయంకాలం ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. ఎన్.కొట్టాల గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షేక్ ఖాశీంవలి తలకు, సయ్యద్ ఉస్మాన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానిక రైతులు క్షతగాత్రులను మరో ఆటోలో గుంతకల్లు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఖాశీంవలి, ఉస్మాన్ పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. గుంతకల్లు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదు రోజుల్లో ఐదు ఆటో ప్రమాదాలు

గుంతకల్లు రూరల్ మండలంలో రోజురోజుకూ ఆటో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. గత ఐదు రోజులల్లోనే ఐదు ఆటో ప్రమాదాలు జరుగగా నలుగురు మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గుత్తి మండలం కాసేపల్లి దగ్గర వైటీ చెరువు గ్రామానికి చెందిన రైతు కూలీలు వస్తున్న ఆటో ప్రమాదానికి గురై ఇద్దరు మరణించగా 16 మందికి గాయాలయ్యాయి. అయ్యవారిపల్లి దగ్గర జరిగిన మరో ఆటో ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. కొంగనపల్లి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గుంతకల్లు పట్టణ శివారులోని అయ్యప్పస్వామి గుడి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మరణించారు. ఆదివారం నక్కలదొడ్డి కొట్టాల వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. అయితే జరిగిన ఐదు ప్రమాదాల్లో మూడింటిలో రైతు కూలీలే ఉండడం గమనార్హం.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ పట్టణానికి చెందిన సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి, ఎంపీటీసీ వన్నూరుసాబ్‌తో సహ మరో 10 మంది మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో ఆదివారం వైసిపిలో చేరారు. సిపిఐ తాలుకా సహాయ కార్యదర్శి వన్నూరు సాబ్, ఎఐటియుసి రజాక్‌షేక్ (ఖాజా), కొత్త రవి, నబీరసూల్, గుణ, సుధా, సంజమ్మ, నాగలక్ష్మి, షేక్‌బాను తదితరులకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు వైసిపిలో చేరుతున్నారన్నారు. పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలో రోడ్లపై ఒక్క పూట అన్నం కోసం ఎదురుచూస్తున్న అనాథలకు, అభాగ్యులు, వికలాంగులకు, వృద్ధులకు వి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహారం పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా వి ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ దాత బి.ప్రణీత్ నాయుడు మంచి మనసుతో కొంతమంది కడుపు నింపడం చాలా సంతోషకరం అన్నారు. దేవుడు వారి కుటుంబాన్ని మంచి మనసుతో దీవించాలని ఆకాంక్షించారు. మూడు పూటలా అన్నం అందించాలని కోరుకుంటూ తమ ఈ చిన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, నాగయ్య, వీరేష్, కొట్రెష్, పెద్ద బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

భాషా వికాసానికి కృషి చేయండి

అనంతపురం సిటీ : రాష్ట్ర భాషోపాధ్యాయ 2023 నూతన వార్షిక కాలమానిని కలెక్టరు నాగలక్ష్మి, మేజిస్ట్రేటు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లడుతూ భాషల అభివృద్ధికి పాఠశాల స్థాయిలోనే బలమైన పునాదులు వేయాలని, భాషల పట్ల విద్యార్థులకు మక్కువ కలిగేలా కృషిచేయాలని, మాతృభాష ద్వారా జాతి ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేయాలన్నారు. భాషావికాసం కోసం భాషోపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టిఎ రాష్ట్రప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా గౌరవ సలహాదారులు రొద్దం రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు వై.ఆదిశేషయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్ ప్రచార కార్యదర్శి నెట్టం వెంకటేసులు, ఆర్థిక కార్యదర్శి మోతీలాల్, నాయకులు ఆదిమూర్తి, రామకృష్ణ, ముట్టాల రామాంజినేయులు, ప్రకాష్ రెడ్డి, తిమ్మప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు..

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టరు నాగలక్ష్మి